శ్రీః

గ్రంథ

ముద్రణకు

వలయు ద్రవ్యమును సాయము చేయించిన

అత్తగారు

**వేదుల వెంకమ్మ గారి ఆత్మకు**

శాంతిగల్గు

గాక

యని ప్రార్థించుచున్నాము.

— రచయిత



ఓం శ్రీ లలితాంబాయై నమః

# *శ్రీ కాళీ శతకము

కం. చరణాశ్రితపరిపాలిని
పరమోత్కృష్ట భవమోక్షపదదాయిని! దు
ర్భర కలుష హారిణీ! త్వ
చ్చరణాశ్రితు నన్నుఁ బ్రోవు జననీ! కాళీ! 1

కం. మునుపె తలఁపవలయు జగ
జ్జనకు శివు నయినఁ "పితుర్దశగుణం మాతా"
యను పెద్దల వాక్యంబున
వినయము మదిని నిన్నె తలఁతు నమ్మా! కాళీ! 2

కం. శ్రీహరిబ్రహ్మాదులకును
మోహరమున గెలువరాని ముక్కిడి యసుర
వ్యూహము మక్కడఁగింపఁగ
నాహవమునకుఁ దోడయు మతవైతివి కాళీ! 3

కం. రక్కసులఁ జంపు నప్పుడు
మిక్కిలి యగుపించు శక్తిమయి విశ్వరుచిన్
అక్కజపడు నటు లొనరిచి
గ్రక్కున సామము గొంటి గదవే కాళీ! 4

* 1928 లోని రచన (పదునేడవయేట).

## శ్రీ కా ళీ శ త క ము

కం. ఏదియోగతి నీరూపము
విదితం బొనరించుకొనుట వేయముటయు గా
నిది మీకుఁ గన విశేషము
సదయుండవు సదయ నీవె జననీ! కాళీ! 5

కం. స్త్రీలింగత పుంలింగత
లాలోచింపంగ లే దటంచునా జ్ఞానుల్
గావించియు 'తత్త్వం' బని
నీకుం బేరుపెట్టి పొగడిరి కాళీ! 6

కం. ఏవియో పదములు చేర్చి
కవితం జెప్పఁగఁ జేస్తిఁ గడుసాహసమున్
అవివేకి నయి యొనర్చితి
నెవియే దోసఁగు లెసఁగఁగ క్షమియింపుము కాళీ! 7

కం. కవిచంద్రము లెందఱో నీ
ప్రతిభను [illegible]
వివరముగాఁ జేసియుంచియుఁ
జీవులకుఁ దెలుప [illegible] కాళీ! 8

కం. కలమును కాగితమును నే
నిలుపుటమాత్రంబె కాని నీరూపంబున్
తెలుపఁగ ముందున్న దేవరు
దళితసురారిప్రముఖీ! తల్లీ! కాళీ! 9

## శ్రీ కాళీశతకము

కం. ఒకవేళఁ గత్తి గట్టాని
యొకవేళఁ గత్తెమును బట్టి యొగి సింహమునై
సకలదురాత్ములఁ జంపఁగ
వీఁక వచ్చెదు వీవు మది నుతియించెదఁ గాళీ! 10

కం. మహిఁ గలజనముల నెల్లరఁ
గుహవాక్కృతి బాధపెట్టి కొల్లపుచ్చఁ దగు నా
మహిషాసురుఁ జంపిన నీ
మహాభయదరూప మెంతు మనమునఁ గాళీ! 11

కం. వేదమున కప్రమాణత
పాదించెడి దుష్టమతుల బాషండకులన్
సాధించి కల్కిరూపున
వేదములఁ నిలిపెదవు గదె వేగమె కాళీ! 12

కం. చేసిన పాపము చెప్పఁగఁ
బాసి చను నటన్న వృద్ధవాక్యము తలఁపఁ
గా సత్యమో యసత్యమొ
యాసంగతి కరుణఁ దెలుప వమ్మా కాళీ! 13

కం. చెప్పఁగల దాన్యపాపము
తప్పక గలుగునని నుతియు దాపన్ ముజ్జుల్
విప్పక యాజ్ఞమున గతి
నప్పుడె స్వాతంత్ర్యము పొందు నదియా కాళీ! 14

## శ్రీ కాశీశతకము

కం. ఒకవేళఁ గత్తి గైకొని
యొకవేళఁ గళ్లెమును బట్టి యోగి పల్లకముపై
నకళంకరాత్ములఁ బంపఁగ
వీఁక వచ్చెదు విను మది నుతియించెదఁ గాశీ। 10

కం. మహిఁ గలజనముల నెల్లరఁ
గుహనాత్మం బాధపెట్టి క్రొవ్విన వఁ దగు నా
మహిషాసురుఁ జంపిన నీ
మహోభయదరూప మెంతు మనమునఁ గాశీ। 11

కం. వేదమున కప్రమాణత
వాదించెడి దుష్టమతులఁ బాషండులన్
సాధించి కల్కిరూపున
వేదముల నిల్పెదవు గదె వేగము కాశీ। 12

కం. చేసినపాపము చెప్పినఁ
బాసి చను నట్టి వృద్ధవాక్యము తలఁచం
గా సత్యమో యసత్యమో
యాసంగతి కరుణఁ దెలుప వమ్మా కాశీ। 13

కం. చెప్పుటఁ బశ్చాత్తాపము
తప్పక గలుగుటని మతియు దానన్ మఱల్
విప్పక యూశాశ్రముగతి
నెప్పుడు స్వాతంత్ర్యంబు పొందు వనియా కాశీ। 14

కం. పురుషార్థంబులలోపలఁ
బరమోత్కృష్టంబుఁ దెలుపు భవమోక్ష మగున్
నరుఁ డది కోరుట శ్రేయ
స్కర మంట దానిని దెలుపవె జననీ కాళీ! 20

కం. జన్మమున కనావృత్తియె
మున్ముందుగఁ గోరవలయు ముదమున జనముల్
అమ్మునివచనము మదిలో
సన్మానింతును ద్వయముక్తిదాత్వునఁ గాళీ! 21

కం. అవనిపై జనకుఁడ వీవె
వనజాక్షుఁడు, హరుఁడు బ్రహ్మ బ్రహ్మాండంబున్
జననీ! నీవే యనియెదు
మునిచంద్రులవాక్కుఁ దలఁచి మ్రొక్కెదఁ గాళీ! 22

కం. భవదీయమాయఁ గలిగిన
భువనంబులు శాశ్వత మని మోహమున బుధుల్
భవసాగరమునఁ బడ నే
నెవఁడను బడకుంటకుఁ గరుణింపుము కాళీ! 23

కం. జ్ఞానులె శాంతులు శైవులు
జ్ఞానులె వైష్ణవ లోకంబు, శ్రీవిష్ణువ లోకమున్
జ్ఞానులె, ద్వైతం బొకఁడే
కానన్ మతవాద మేల కలిగెన్ గాళీ! 24

## శ్రీ కాళీశతకము

కం. హింస నకార్యం బని మీ
మాంసింపఁగదా శ్రుతి స్మృతి మార్గము లెల్లన్
హింసను బ్రశంస చేయుచు
హింసింతురు పశుల జనము లేలకొ కాళీ! 15

కం. తల్లి వటంచు మహిమలె
యుల్లంబున నిన్నుఁ గొలుతు రుందురుగద నీ
పిల్లలఁ బ్రాణుల బలిగన్
అల్లఁగఁ గోరుదె యదేను నమ్మను కాళీ! 16

కం. దుష్టుల నెల్లరఁ జంపుచు
శిష్టుల చరణాశ్రితులను శీఘ్రమ కరుణన్
కష్టంబు లొంద కుండఁగ
దృష్టిని సారించి బ్రోవుదువుగద కాళీ! 17

కం. జనకోటి దుశ్చరిత్రులఁ
బనివడి దండించి ఖలుల పాపాత్ములన్
మునుఁగక యుండఁగ భక్తిత
రతి దయ వాకిచ్చి బ్రోవరాఁగదె కాళీ! 18

కం. అనయము నీపదచింతన
మనమునఁ గావించి మనెడు మాన్యాత్ములనున్
గనికరమునఁ గని బ్రోవఁగ
వినుఁబోలెడి దేవతలకు నేరదె కాళీ! 19

కం. పురుషార్థంబులలోపలఁ
బరమోత్కృష్టంబుఁ దెలుపు భవమోక్ష మగున్
నరుఁ డది కోరుట శ్రేయ
స్కర మంట దానిని దెలుపవె జననీ కాళీ! 20

కం. జన్మమున కనావృత్తియె
మున్నుండుగఁ గోరవలయు ముదమున జనముల్
అన్నివిధనము మదిలో
సన్మానింతును ద్వయ ముక్తిదాయినిఁ గాళీ! 21

కం. జనని జనకుఁడ వీవే
వనజాక్షుఁడు, హరుఁడు బ్రహ్మ బ్రహ్మాండంబున్
జననీ! నీవే యనియెదు
మునిచంద్రులవాక్కుఁ దలఁచి మ్రొక్కుదుఁ గాళీ! 22

కం. భవదీయమాయఁ గలిగిన
భువనంబులు శాశ్వత మని మోహమున జనుల్
భవసాగరమునఁ బడ నే
వెనఁదను బడకుండుటకుఁ గరుణింపుము కాళీ! 23

కం. జ్ఞానులె కొందఱు ద్వైతులు
జ్ఞానులె వైష్ణవు లొకండ్రు. త్రైత్రపు లొకరున్
జ్ఞానులె, ద్వైతం బొకఁడే
కానన్ మతవాద మేల కలిగెన్ గాళీ! 24

## శ్రీ కాళీశతకము

కం. ఆశ్రయభేదముచేత ను
పాశ్రితమైన యుదకాది పచ్చపై నలుపై
మిశ్రముపై యగు దానికి
నాశ్రయము కరము జల మొకటగుఁగదె కాళీ! 25

కం. సకలము లగుదురితంబుల
నొకపరి నీపేరు జపింప నుడుగుచు నుండన్
సకలాయుష్యము గొలిచెడి
సకలజనులమాట చెప్ప శక్యమె కాళీ! 26

కం. ఎటువంటి మనుజుఁడైనను
నటుతర మైనట్టి భక్తి భజియింప నినున్
బటుతరసౌఖ్యము లొందెడు
నట నీమాహాత్మ్య మేమి యందును గాళీ! 27

కం. మును కాళిదాసుఁడుఁ
గవివరముసేఁ గాంచి మిగులఁ గావ్యార్థంబుల్
పదిపది నీగి ప్రసిద్ధము
జననీ! దయ నన్నుఁ జూడఁ జనదే కాళీ! 28

కం. "పాపీ చిరాయు" వనునది
ప్రాపించుము సత్య మౌను నాశ్చర్యముగన్
నీపాద సేవఁ గనియును
జేపగిదిన్ దండ్య మగుట నేమిది కాళీ! 29

## శ్రీ కాళీ శతకము

కం. కష్టము లొందినఁ గానీ
దుష్టిగ సంసారజలధి దుదిఁ గని పిదపన్
శిష్టుల భక్తుల వరమో
త్కృష్టపదము గను రీతిమొకొ తెల్పుము కాళీ! 30

కం. భక్తిం జాటన వస్తు ప్ర
సక్తి సమస్త జగతిఁ గనఁ జని మను ముని రాట్
సూక్తి మనంబునఁ దలఁచుచు
ముక్తిప్రదభక్తిఁ గొనెద ముదమునఁ గాళీ! 31

కం. సంసారకంటకంబుల
సంసక్తమనస్కులైన జనముల నమ్మా
ఖండించి భక్తి సత్పథ
సంసక్తులఁ జేసి ప్రోవు జననీ! కాళీ! 32

కం. సకలైశ్వర్యప్రదములు
సకలారోగ్యప్రదములు సౌఖ్యప్రదముల్
అకలుషముక్తిప్రదములు
నీ శ్రీపాదములఁ దల ధరించెదఁ గాళీ! 33

కం. ఐహికఫలముల లే వని
యూహించుచు విహితకర్మ లాచరించక యే
వ్యాపారింతురు వారిది
మోహంబు [illegible] మూర్ఖులు కాళీ! 34

కం. జ్ఞానికి మోహము కలుగదు
కావున్ గర్మ మవసరము కా దటు లయ్యున్
జ్ఞానముఁబొందుకొఱకు నా
హానం బగువిహితకర్మ లాగుగఁ గాళీ 35

కం. సూర్యేందుమండలము లా
హార్యపదార్థంపువితతి యఖిలంబును వి
ద్యార్యమ్ము ప్రకృతి నది యం,
దార్యజనసుతా యిదేమి యమ్మా కాళీ 36

కం. దేవుండు గాక ప్రకృతియె
గావించిన నిఖిలజగము కలుగునె యటులన్
పై విశ్వంబుగ, అదమే
యీవిధిఁ జేయఁగలదె యోచఁగింపుము కాళీ 37

కం. దేవతయె లేక యుండిన
జీవితముగ నిమ్ముఁ బిల్వ నెటు తగు నందున్
నేవిధములఁ బ్రార్థింతురు
దేవీ! కరుణించి నాకుఁ దెలుపుము గాళీ 38

కం. దేవుఁడు కలఁ డని యెఱుఁగుచు
తా విహితపుఁ గర్మ చేయఁదలఁకొన వచ్చుం
జేవిధిఁ గలుగదు చేయుము
దేవుఁడె కలుగఁ, గలుగఁగదే మోక్ష కాళీ 39

శ్రీ కా ళీ శ త క ము

కం. ధర్మము లోకములకుఁ గా
నిర్మితమంటిరియోఁ గాన నే నెల్లప్పుడున్
ధర్మము నీరూపం బని
ధర్మమునే గాంచు చుండుఁ దల్లీ కాళీ! 40

కం. జనకంబున కే గుణములు
కనుపట్టునో యా గుణములె కడు జన్యమునన్
గనుపట్టును గావున నవి
తనుపట్టి విధేయ యం ద్రాక దయా కాళీ! 41

కం. సుఖదుఃఖరహితవు గదా!
సుఖదుఃఖంబు లవి యెట్లు చొప్పడె సుతులన్
సుఖదుఃఖము లెఱుఁగఁగలుగుట
విఖిలాంబవు నా వలంద్రు విజ మెఱి కాళీ! 42

కం. ప్రతిజీవిని ప్రతివస్తువు
ప్రతివస్తువును ప్రతిజీవి పొందుచునుండన్
కృతియంత సృజించిన నీ
మతి నైపుణ్య మెఱుఁగుదుమె మనుజులు కాళీ! 43

కం. సృష్టి సమస్తంబును ని
దృష్టింపఁగ నను దమరము దుర్గుణములచేఁ
గష్టంబులఁ గాసిల్లుచు
సృష్టిని వింతగ మిగుల వెద్దఁగఁ గాళీ! 44

కం. ధర్మాత్ము లయ్యుఁ బ్రాకృత
ధర్మంబునఁ గష్ట మొంది కడుఁ గాసిలియున్
ధర్మంబు వీడ రెప్పుడు
నిర్మల తత్వంబు గాంత్రు విపులులు కాశీ! 45

కం. ఎంతటిపాపముఁ జేసిన
స్వాంతములో నిన్ను భక్తి భజియించినచో
నంతయు పాపంబేగఁగఁ
గాంతురు నీ తత్వమహిమఁ గన్నవఁ గాశీ! 46

కం. కష్టావాప్తము లందున
కష్టం బేమంచుఁ బిల్చి చెప్పటివారై
నిష్టన్ బొసఁగు మందురు
దుష్టము లగుపనులు ధర్మదూరుల కాశీ! 47

కం. దైవము మనయత్నంబుల
దైవంబే ప్రబల మంచుఁ దలఁపఁగవలయున్
దైవంబె కాక యుండిన
నేవిధి నరయత్నమూ ఫలియింపదు కాశీ! 48

కం. ఇది నేఁ జేయుచు నుంటిని
యిది నేఁ జేయఁ గల నని పదించుట భ్రమయే
యిదియైనన్ దైవమునం
బిద నగును నరుఁడు నిమిత్తమాత్రము కాశీ! 49

కం. దైవంబుచేయు నందము
గావింపక ప్రయత్నంబు కడుసోమరియై
యా విహరించుట గూడదు
దైవంబు పిదప ఘటించుఁ దగునది కాశీ! 50

కం. "పౌరుషవంతు వరించును
పౌరుషహీనుని ద్యజించి బహుసంపద" అన్
ధీరాత్ములసద్వాక్తియె
యారీతిన్ విశదపఱచు నమ్మా కాశీ! 51

కం. నదు లన్ని గలిసి యొకజల
నిధిని బ్రవేశించి నట్లు నిఖిలమతంబుల్
మొదట నెటు లున్నఁ జివరకుఁ
బద మిదుఁ బరమార్థతత్త్వపదమునఁ గాశీ! 52

కం. ప్రతిమతమును సన్మార్గ
ప్రతిపాదక మగును గాన స్వస్వమతంబున్
బ్రతిమనుజుఁడు త్యజియింపక
సతతము భజియింపవలయు ననఘా కాశీ! 53

కం. దూరపుఁ గొండలు నును నను
పారమ్య స్వమతంబు వీడి యన్యమతమునన్
చేరుట తగ, దింతుఁ గనం
గా రాని దిక్కొక్కఁడే గలదే కాశీ! 54

కం. ఆహారము త్రెంచుట
నాశించక పరులద్రవ్య మంటకుండుటన్
ఆశంస చేయు చెప్పుడు
నాశంబగు మోక్షము తనయంతనె శాంతీ। 60

కం. కడు సంగ్రహముగ ధర్మము
మదురంగా చెప్పు వాక్యమునది కాలములో
బడిబడి సుపక్వత సేయుట
విడు నపకారికిని నైన గరుణన్ శాంతీ। 61

కం. మోక్షం బెక్కడ నుండియొ
సాక్షాత్తుగ దిగుచురాదు సర్వంబును ప్ర
త్యక్షంబుగ మనసునందం
దక్షించుట తనదు సంతగదె శాంతీ। 62

కం. తా నేది చేయు చున్నన్
దాని భగవదర్పితం బొనర్చుచు మదిలో
దానిఫలంబును గోరక
యే నిలువంగ మోక్షము లభించును శాంతీ। 63

కం. సంసారకంటకంబుల
సంసక్తుండు గాక విహితసత్కర్మ ఫలా
శంస యొనర్పక చేయుచు
శంపించును మోక్ష మందు సాధులు శాంతీ। 64

కం. ఏపూటకు నాపూటయె
యాపూర్ణము చేసి పొట్ట యలరంగవలయున్
ఆపూటకంటె నెక్కుడుఁ
బ్రాపించిన దొంగతన మటందురు కాశీ 65

కం. జనులను బ్రోచెడిపట్టున
జనకుఁడు రా జగును గాని స్వవిధూపట్లన్
జనకుఁడు సన్యాసియె యగు.
జను లటులు వచువఁ దగదె జననీ కాశీ 66

కం. తనుఁ జొచ్చిన ముట్టిన మా
త్రన తామరపాకు నీటఁ దడువని భంగిన్
మునుఁగక సంసారంబునఁ
దను రక్షించుకొను జ్ఞాని తథ్యము కాశీ 67

కం. అపమానిఁ గ్రిందఁ బెట్టక
యుపకారావసర మెఱిఁగి యుండియు నెవ్వం
డుపకృతి చేయఁడొ వానిది
జన మది యెటు చెప్పఁదగును జననీ కాశీ 68

కం. తనజీవంబుల నైనను
ఋణముగ గణియించి యెవ్వ డెవఁ డుపకారం
బొనరించుచునుండునో యా
మనుజుఁడె సిద్ధుఁ డంద్రు మాన్యులు కాశీ 69

కం. ముందు వెనుకఁ జింతింపక
మందుఁడనై నడచు ననుచు నందుఁడె తలఁచున్
గ్రందుగ మనకార్యము లా
నందముతోఁ జేయఁగలఁడె యాతఁడు కాళీ! 70

కం. జనసంతోషములందును
తనదుఃఖంబులందుఁగూడఁ దనరుచు నెటులన్
మనమున సుఖదుఃఖంబులఁ
గనుమో యట్లున్కఁ గని మన దగుఁ గాళీ! 71

కం. తనకు స్వతంత్రత వచ్చిన
దనుకొని కడువిఱ్ఱవీఁగి మసలక జనముల్
తస్కరించు వారి నైనను
వినయమ్ములఁ జూడఁదగదె తల్లి కాళీ! 72

కం. సూతుఁడు హయముల నడిపెడు
రీతిగ దుష్పథములఁ జెలరేగక యుండన్
శ్రోత్రాదుల నియమించుచుఁ
బ్రీతుండై యుండవలదె పృథివిని గాళీ! 73

కం. నేఁడో రేపో చచ్చుట
కూడుఁగదా యెట్లు నెట్టికూళ్ళఁబనియున్
జూడక చేయుచు నెంతటి
మూఢులకో చేయ రెట్టి పుణ్యము కాళీ! 74

16

## శ్రీ కాశీశతకము

కం. శాంతంబున దాంతంబున
నెంతయు మనుజుండు యున్న నెవ్వడు మనుజా
కాంతంబే భూషణ మగు
శాంతమె సకల భూష ణంబు జననీ కాశీ 75

కం. దుష్టుండు సుగుణి యగునా
విష్ణుండై చింత మోహ విరించిననేన్
శిష్టుండు ధర్మము వీడక
దుష్టిని అరియించు గనుడు దుష్టుని గాశీ 76

కం. ఎందఱో పఠింత్రు గాని
కొందఱె యొనరింతు రుండ్రు కొందఱె యొ గొప్ప
పొందుగ మంచిగ జేసెడి
కొందఱె మను లనుచు జెప్పగూడును గాశీ 77

కం. వేదాంతంబులు చెప్పగ
నాదువలె ప్రగల్భ భటు గనం బరి దైవన్
నాదుప్రగల్భంబు వి
న్నేదో గతిం దలచ మోక్ష మిడుగదె కాశీ 78

కం. అన్నంబు రామచంద్రా
ప్రశ్నన దీనులను మమ్ము గావుమి యని యా
పన్నాత్మకుడై యేత్వతి
యన్నిట దీనులకు నేమి యడుగ్గ కాశీ 79

కం. ఎందఱు మునులమ మాధవుఁ
గొందుఱుఁ గూటమో యుండెదు కూలవరో యా
యందఱుఁ గవేఁగ హతాత్మ్గ
ప్రమందఁడై ప్రద్దఁయు గుండె మనుజాఁడు కాళీ! 80

కం. ఇంతయుఁ బ్రభువులకోర్కెం
బంతే; మఱియొందు గా దిట్లైనను జనముల్
సుంతయుఁ గోపింపరు గా
మెంతటికాంతాత్మ్య లోకా మెన్నఁగఁ గాళీ! 81

కం. పుట్టినవోఁ చేరిందుకు
పుట్టుమిఁ గుమ్మరిపురు పని కా యుదు దరుగా
పుట్టక కుమ్మరిపురు పను
నట్టివె వాంఛింత్రుగదె మహాత్ములు కాళీ! 82

కం. పరులను దమవలెఁ జూడుమ
పరులను బాధింపఁ గలుగుఁ బాపము లనుచున్
బరఁగెడి ధాత్రీశులఁ బ్రభుల్
వింసింతురు బాధపెట్టి నిజముగఁ గాళీ! 83

కం. భారతవర్షమునందలి
పౌరులు ధర్మాత్ము లౌట బాధలఁ బడియున్
ధీరత్వంబును దాల్చి
పేదావము నెంత్రు బ్రోవ నేం పె కాళీ! 84

కం. రౌద్రాకారముఁ దాలిచి
యాదోగ్రిహాల గర్వ మడఁచి యలరెద వంచున్
ముద్రన మంతయు నుండఁగ
వద్రంబుగఁ గూరుచుండ బాగఁటె కాశీ 85

కం. దుష్టులను శిక్ష చేయుచు
శిష్టుల రక్షింతు వనుచు స్మృతులు వచించున్
దుష్టాత్ములను శిక్షింపుము
శిష్టుల కష్టములు దొలఁగఁ జేయుము కాశీ 86

కం. అపునప్పు మఱచితిఁ జామి నీ
యుపకారం బేమొ కాని యువకుఁ దొరకింకీ
పుడిఁ గలదీనులఁ బ్రోవఁగఁ
బ్రవిమలభావంబు దాల్చి పరఁగును గాశీ 87

కం. అరఁ దలిశాంతుఁడు నీవో
యతిరౌద్రాకారిణి వని యద్భుత మైనన్
మతిఁ గన మఱ్ఱులమంధియు
నతిశాంతులు పెరుగుదు నదరవె కాశీ 88

కం. సత్యము శాంతము ధర్మము
నిత్యము దైవంబులందు నీయాపలదే
నిత్యము వానినె వ్యక్తిగ
సత్యంతము దలఁచి కొలుతు నమ్మా కాశీ 89

కం. ధర్మంబుల నేదోయొక
ధర్మాంశము మాత్రమైనఁ దనరుట మనుజుల్
నిర్మలుడై వాంఛంబున
నిర్మింపఁబడి రని చెప్ప నెఱ వగుఁ గాంధీ 90

కం. అట్టి సకలధర్మములు గ
లట్టిరె యవతారమూర్తు లందురు పెద్దల్
వెట్టిన గాంధిమహాత్ముని
నట్టిరె యవతారమూర్తి యనఁ దగుఁ గాంధీ 91

కం. పూర్వావతారమూర్తులు
సర్వవిధంబులను శక్తిసహితులు నేఁడో
పూర్వవిలక్షణమూర్తి ని
గర్వ ప్రశాంతుఁడు సహింపశామియుఁ గాంధీ 92

కం. సంతసము తనకుఁ బ్రాణుల
సంతసమే, చింత తనకుఁ జనములచింతే
కాంతయు సుతులును దల్లియు
నెంతటివారో యటులె పరు లితనికిఁ గాంధీ 93

కం. పూర్వావతారమూర్తులు
నిర్వక్రపరాక్రమంబు నెఱపిరి కాని
యర్వాచీనమహాత్ముఁడు
నిర్వర్తింపండు వాని నెఱ సని గాంధీ 94

## శ్రీ కాశీ శతకము

కం. ఎంతయు సత్యము ధర్మము
శాంతము దాక్ష్యము సహింప శక్తి సంపదిన్
వంతపమున నుపదేశము
నెంతయు దుష్టునికి శిక్ష యొందును గాశీ! 95

కం. పీయుండె తయ్యు మహాత్ముని
యాచక్కటిబోధనోర వగుచిఱునవ్వుల్
యాధనతో శాంతామృత
సేవనముం బొంది తృప్తి చెందదె కాశీ! 96

కం. దౌర్జన్యంబును క్షమచే
నిర్జింపఁగ వచ్చు నన్నరీతి మహాత్ముం
డార్జించి యనుభవంబుల్
గర్జంబడి చెప్పె మాకుఁ గరుణను గాశీ! 97

కం. మీఁదఁ బడి కొట్టువానిని
మోదక శాంతంబు దాల్చఁబోలు సటంచున్
బోధింపఁగ మహాత్ముఁడే
యాదట నష్టఁ దీవరుం డనష్టుఁడు కాశీ! 98

కం. జనకుఁడు రాజేంద్రుఁడే య
య్యును సన్న్యాసి యటందు నుపదేశింతన్
మనుజుఁడు నమ్మనె మునగాం
ధిని గనులారఁ గనీ గాక తెలియఁగఁ గాశీ! 99

## శ్రీ శాంతి శతకము

కం. స్వారాజ్యమునై కాంతము
నారాధింపంగఁ జేయు నందఱచేతన్
వైరుల కల్లల నొందఁగ
మారాధక శిరము వొగ్గి మను మని గాం॥ 100

కం. ధర్మంబు గనక మోదిన
నిర్మలులై పిడుగులను నెగడిరి మమి యా
దుర్మతులు చెప్ప నేరని
దుర్మార్గము లాదరింత్రు కొలఁగక గాం॥ 101

కం. వావందిపరుఁ బెందఱో
గావింపక దేశసేవ కడునోపరులై
జీవచ్ఛవములబోలక
జీవింత్రైరి వారిశక్తి చెప్పుము గాం॥ 102

కం. దుర్మతులం గూర్పపథమున
ధర్మంబును బాడుకొల్పఁ దగునా కా కా
దుర్మతులహృదయదారక
కర్మంబుల పైపడఁ గొనె కను మింకఁ గాం॥ 103

కం. మతధర్మము లన్నిటి న
ద్భుతముగ నారాధించితో నైక్యముగన్
అతవజంబి భువి విలక్షణ
దతురత్వము చూపె గాంధి జయము గాం॥ 104

## శ్రీ కాళీశతకము

కం. మదమత్తులదుశ్చేష్టలు
హృదయమునందునకనుమ కాళి [illegible] యునదుర్
మదిఁ దొందరపడ వారల
మదిమొదు దనుపునపను మహాత్మురాలా కాళీ! 105

కం. సద్రక్షదుష్టశిక్షల
ముద్రంబుగ నాశ్యమాము సమఘునఁ దగు నీ
వద్భుతము రౌద్రాకృతి
ముద్రసమున్ గనుచె తగును ముదిలోఁ గాళీ! 106

కం. నీకత్యంబుగఁ బాదగు
భాగము ధర్మఁబుని పుత్రుల మనుమన్
నే భక్తులఁ జేసి జగత్
శోకంబును మాన్ప నమ్మ తూర్ణము కాళీ! 107

కం. అనవిని కుమారుని మాటలు
విని సంతసమొందుచిత్త వినయం బొప్పన్
గణపతిగా ప్రసిద్ధుడు *వి
న్నిన నీకందమునిచ్చె యగుటను కాళీ! 108

ఇది
కాళీశతకము

---

*వినిచినన్ + నీకు + అందముతో అగును అని యొక యర్థము. విన్నిన్ + ఈకందములతో అగును తగును అని రెండవయర్థము.